# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 16 నవంబరు, 2025 | పేజీలు : 08


## చెరువుల ప్రాముఖ్యతను గుర్తించండి:కలెక్టర్


మెయిన్‌లో

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం /సంగారెడ్డి** :సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్ ఖాన్ పేట్ వ్యవసాయ మార్కెట్ యార్డు లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి చింత ప్రబాకర్ ప్రారంభించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్ కేసీఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో వారికి డబ్బులు జమ చేసే విధంగా కృషి చేశారని గుర్తు చేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల ఇబ్బందులు వర్ణణాతీమన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభ్త్వుం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తగిన బరువులు ,గొనె సంచులు, టార్పిలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు ఏలాంటి కష్టం వచ్చిన వారికి అండగాఉంటామని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో డిసిసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ,మాజీ సిడిసి చైర్మన్ ,కసాల బుచ్చిరెడ్డి, మనోహర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి ,మండలపార్టీ అద్యక్షులు చక్రపాణి గొనెల రఘు అదికారులు రైతులు ఉన్నారు.



# ఊపు తెచ్చిన ఉప ఎన్నిక

**జూబ్లీహిల్స్‌లో గెలుపుతో కాంగ్రెస్‌లో జోష్**

**నెల రోజులు ఉమ్మడి జిల్లా నేతల విస్తృత ప్రచారం**

**స్థానిక ఎన్నికలకు వెళ్లేందుకు సమరోత్సాహం**

**ప్రజాపక్షం/హనుమకొండ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాం గ్రెస్ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. గత నెల రోజులుగా పైగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు, కార్పోరేషన్ చైర్మన్లు హైదరాబాద్ లో మకాం వేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ఎన్నికలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలవటంతో ఓరుగల్లు కాంగ్రెస్ లో ఉత్సాహం నింపింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్న క్యాడర్ కు జూబ్లీ హిల్స్ ఫలితం జోష్ నింపుతోంది. ఇదే ఊపుతో స్థానికంలో క్లీన్ స్వీప్ చేస్తామనే ధీమా కాంగ్రెస్ లో కనిపిస్తోంది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపే లక్ష్యంగా నెల రోజులకు పైగా ఉమ్మడి ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, యసశ్విని రెడ్డి, కేఆర్.నాగ రాజు, గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, రామచం ద్రనాయక్, మురళీనాయక్, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తదితరులు తమకు కేటాయించిన డివిజన్లలో విస్తృతంగా ప్రచా రం నిర్వహించారు. వీరు తమ సొంత నియోజకవర్గాల నుంచి ద్వితీయ శ్రేణి నేతలను జూబ్లీహిల్స్ ప్రచారానికి తీసుకెళ్లి అక్కడే మకాం వేశారు. వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన సమయంలో మాత్రమే ప్రజల్లో కనిపించటమే కాకుండా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పట్టుబట్టి సీఎం రేవంత్ రెడ్డి ని వరంగల్ నగరానికి తీసుకవచ్చారు. ఆ తరువాత మళ్లీ జూబ్లీహిల్స్ ప్రచారంలోనే పాల్గొన్నారు. ఓరుగల్లుకు చెందిన కార్పోరేషన్ చైర్మన్లు కూడా హైదరాబాద్ లోనే మకాం వేసి ప్రచారంలో తమ వంతు పాత్ర పోషించారు. తమకు బాధ్యతలు అప్పగించిన అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీకి అధికృత రావటం శ్రేణుల్లో ఉత్సాహన్ని నింపింది. ఊహించినట్లుగానే బీఆర్‌ఎస్ సిట్టింగ్ స్థానాన్ని 25 వేల ఓట్లు ఆధిక్యంతో కైవసం చేసుకోవటం కాంగ్రెస్ క్యాడర్లో జోష్ నింపింది. తమ ప్రచారానికి ఫలితం దక్కిందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, సీఎం రేవంత్రెడ్డి పరిపాలనను ప్రజలు స్వాగతించారని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు ప్రభావం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి ప్రతి ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమినే ఎదుర్కొంటున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీ స్థానాలు వరంగల్, మహబూబాబాద్ లో ఓటమిని చవిచూసింది. అలాగే వెంటనే జరిగిన వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో సైతం గులాబీ పార్టీకి పరాజయమే ఎదురైంది. ఇటీవల జరిగిన కరీంనగర్ టీచర్, పట్టభద్రుల ఎన్నికల్లో కూడా బీఆర్‌ఎస్ ఓటమి చూసింది. తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా అపజయమే ఎదురుకావటంతో కారు పార్టీ క్యాడర్ లో నిరుత్సాహం అలుము కుందనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఉప ఎన్నికలో గెలిచిన ఊపుతో స్థానిక సంస్థలకు వెళ్లి విజయం సాధించవచ్చని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. ఉప ఎన్నిక ఇచ్చిన స్ఫూర్తితో పంచాయతీ ఎన్నికలకు వెళ్లేందుకు సమరోత్సాహం ప్రదర్శిస్తున్నారు.

## వయోవృద్ధులను గౌరవిద్దాం




వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/ వరంగల్ :** వయోవృద్ధులను గౌరవిద్దామని, వారి అనుభవాల్ని స్వీకరిద్దామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు వయోవృద్ధుల వాకతాన్ (ర్యాలీ) నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈనెల 12 నుండి 19వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి భారత దేశ సంస్కృతిలో వయోవృద్ధులను గౌరవించడం మన సంస్కృతి అని, వారి పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా ఉండేవారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కూడా అలాగే వయోవృద్ధులను గౌరవించి వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. సమాజంలో వయోవృద్ధుల ప్రాముఖ్యత చాలా గొప్పదని, వారు దిశా నిర్దేశకులని తెలిపారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మన కుటుంబంలో ఉన్న వయోవృద్ధులను అనగా గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారితో మర్యాదగా ఉండాలని, వారి అనుభవం పిల్లలకు చాలా స్ఫూర్తినిస్తుందన్నారు. ప్రస్తుతము వయోవృద్ధుల సమస్యలు, పిల్లలు, కొడుకులు, కోడళ్ళు సరిగ్గా చూసుకోవట్లేదని, వారిని ఇబ్బందులకు గురి చేస్తూ కొట్టడం, తిట్టడం ఆస్తులు లాక్కోవడం ఇలాంటి సమస్యలు మా దృష్టికి చాలా వస్తున్నాయని, వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టామని, తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజమణి, డి ఎంహెచ్ ఓ సాంబశివరావు గారు, డిఈవో రంగయ్య నాయుడు, సిడిపి ఓలు విద్య, మధురిమ, దెబోరా సూపర్వైజర్లు, డిసిపిఓ ఉమా , సఖి అడ్మిన్ శ్రీలత, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, ఎఫ్‌ఆర్ఓ, జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబర్స్ మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ వీర ఉపేందర్, టీచర్స్, సిబ్బంది, దాదాపు 150 మంది విద్యార్థులు, జిల్లాలోని పలు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు, వయోవృద్ధుల అసోసియేషన్ మెంబర్స్, వయోవృద్ధులు మొత్తం 250 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవాలి:కలెక్టర్

**దుగ్గొండి మండలంలో క్షేత్ర స్థాయిలో నీటి పాండ్‌ల పరిశీలన**



**ప్రజాపక్షం/దుగ్గొండి :** భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. దుగ్గొండి మండలం లోని తొగర్రాయి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన నీటి పాండ్ ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా చేపట్టడానికి తగు సూచనలు చేశారు. దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామంలో జలశక్తి అభియాన్ పథకం లో భాగంగా రైతు కొత్తపల్లి రమేష్ భూమిలో నిర్మించిన ఫారం పాండ్‌ను పరిశీలించారు. రైతుతో మాట్లాడి పాండ్ ఉపయోగాలు, ప్రయోజనాలు తెలుసుకొని పథకం అమలు తీరు ను పరిశీలించి మాట్లాడుతూ జల శక్తి అభియాన్ పథకం కింద నీటిని ఒడిసిపట్టే కార్యక్రమాలను విజయవంతం గా చేపట్టడం వల్ల జిల్లాకు కోటి రూపాయలు అవార్డు లభించిందని ఇట్టి ప్రతిభ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గత సంవత్సరం లాగే ఈసారి కూడా అవార్డు పొందడానికి ప్రస్తుతం పూర్తి చేసిన పద్ధతి లోనే పనులన్నింటినీ బాధ్యత యుతం గా చేస్తూ అట్టి సమాచారాన్ని ఎప్పటికపుడు పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఫారం పాండ్ ద్వారా పత్తి పంటకు అందుతున్న నీటిని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్ హార్టికల్చర్ ప్లాంటేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, ఏపీడీ శ్రీవాణి, ఎంపీడీవో అరుంధతి, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, క్లస్టర్ టీఏలు సుధాకర్, సురేష్, టీఏ బద్రు, పీఎస్ వాణి, ఎఫ్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక దీపోత్సవానికి రూ.లక్ష విరాళం అందించిన రాజేందర్

**ప్రజాపక్షం/తొర్రూరు :** కార్తీక మాస పుణ్యకాలంలో భక్తి ప్రేమల సంద్రంగా జరిగే దీపోత్సవానికి శనివారం తొర్రూరు ప్రముఖ రియాల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ లక్ష రూపాయలను విరాళంగా అందించి ఉదారతను చాటుకున్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించే కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి దీపాల అలంకరణ, భక్తుల సౌకర్యాల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు నిర్వాహకులు సిరికొండ విక్రమ్ తెలిపారు. రాజేందర్ సేవాభావం తెలుసుకొని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మొలకల సాయిలు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ శనివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా, వేల్పుల లింగయ్య, సుదగాని మురళి, చీమల సత్యం, సోమారపు రవి, బత్తిని శాంతి కుమార్, చెడిపాక వెంకన్న, గొల్ల వినోద్, సాంబయ్య, చాట్ల అశోక్, అప్పల మున్నూర్, తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**శ్రీ బాలానగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం ఆఖరిశనివారం ఏకాదశి సందర్భంగా ఉదయం 6 గంటలకు సుప్రభాతం, 7గంటలకు స్వామి వారికి అభిషేకం, 11గంటలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు సుమారు 150 జంటలు పాల్గొన్నారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీమద్ భగవద్గీత పారాయణం(18 అధ్యాయాలు) రాత్రి 8 గోష్టి ప్రసాద వితరణ ప్రతి శనివారం ఉదయం సుప్రభాతం నుండి రాత్రి ఆలయం మూసే వరకు భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం వితరణ శ్రీ శ్రీనివాస పద్మావతి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో కార్తీక అఖరి శనివారం సందర్భంగా అత్యధిక సంఖ్యభక్తులు హాజరయ్యారు. ఈనాటి సేవలో ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయం లోని సేవా సమితుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ఈవో కిషన్‌రావు, చైర్మన్ పరాశరం శ్రీనివాసచారి వెల్లడించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**



**ప్రజాపక్షం/తొర్రూరు :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం తొర్రూరు మండలం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని, రిజిస్ట్రర్‌లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం సూచించిన విధంగా కేంద్రాలు నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, రైతుల సౌకర్యార్థం మంచినీరు, టెంట్, కుర్చీల వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. రవాణా చేసే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకొని పకడ్బందిగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్, మ్యాచ్చర్స్ మిషన్లు గన్ని సంచులను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి నగదు జమ అయ్యేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సన్న, దొడ్డు ధాన్యం కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రత్యేక అధికారులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ నిర్వహించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మురళి, కె.రమేశ్ తదతరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/నెక్కొండ:**మండలంలోని నాగారం గ్రామానికి చెందిన జర్నలిస్టు పొనకంటి రమేష్ తండ్రి చెన్నమల్లు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో గ్రామస్తుడు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, పొనకంటి స్వామి, సింగుడాల వెంకన్న, ఉంద్రాతి రమేష్, తూము యాకంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరిస్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈఓగా సాయి కృష్ణ, ఎంఈఓ రాధాకృష్ణ, హెడ్మాస్టర్‌గా ప్రశస్వి, ఉపాధ్యాయులగా సహస్వి, శివ, శ్రీవల్లి, సాహిని, కిరణ్, శివ, సతీష్, శివరాజ్, పాఠశాల డైరెక్టర్లుగా హర్షవర్ధన్, ముఖేష్, నిషిత్ వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శిబ్ పాల్, ప్రధానోపాధ్యాయుడు సోమన్న, డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, రవీనా రాజ్, రమేశ్, సుధాకర్, ప్రవీణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పంపిణీ చేసే వరకు పోరాటం



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి.యాకూబ్‌లు అన్నారు. పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద అమరవీరుల స్థూపం ముందు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని చేపడుతున్న దీక్ష శనివారం నాటికి రెండవ రోజుకు చేరింది. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ, ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కమిటీలు దీక్షకు సంఘీభావం తెలిపారు. సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో దీక్షలను ఉద్దేశించి సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి.యాకూబ్‌లు మాట్లాడుతూ తొర్రూరులో గత రెండు సంవత్సరాల క్రితం పూర్తయిన 280డబుల్ బెడ్రూం ఇండ్లను పంచకుండా జాప్యం చేయడం సరికాదన్నారు. గత ఏడు నెలలుగా దశలవారిగా ధర్నాలు, నిరసనలు చేస్తూ, వినతి పత్రాలు ఇస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని అన్నారు. మహిళలందరూ కలిసి మహిళా ఎమ్మెల్యేని గెలిపించుకుంటే మహిళల వద్దకు రెండవ రోజు నిరాహార దీక్షలకు సంఘీభావంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో సీపీఎం తొర్రూరు మండల కమిటీ సభ్యులు డొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, దొమ్మటి సోమయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేశ్, శోభ, అరుణ, శ్రీలత, రేణుక, వసంత, షమీనా, మంజుల, రాధా, ధర్మయ్య, సాయిలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కులసంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కులసంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని మార్కండేయ కాలనీ అధ్యక్షుడు పెండెం శివానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం పద్మశాలి సంఘానికి గేటును మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్ ప్రారంభించారు. అనంతరం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా పెండెం శివానంద్ మాట్లాడుతూ సర్వాపురం పద్మశాలి సంఘం సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఐక్యమత్యంతో ఉంటే ఎటువంటి విజయాలనైన సాధించవచ్చని, సర్వాపురం పద్మశాలి సంఘం నిరూపించిందన్నారు. పొదుపు సంఘం,చిట్టి ల ద్వారా సర్వాపురం పద్మశాలి సంఘం లాభాల బాటలో నడుస్తున్నందన్నారు. ఈకార్యక్రమంలో సర్వాపురం పద్మశాలీ సంఘం అధ్యక్షులు కూచన రవీందర్, బాల్నే సుభాష్, జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, కూచన రాజు, బిట్ల మనోహర్, తక్కలపల్లి సోమేశ్వర్, సామల కొమరయ్య, ఎల్లేశం, నరేందర్, వేణు, బండారి నాగరాజు, సామల రాంశ, కుసుమ శంకర్,అందే వెంకటేశ్వర్లు మాచర్ల రమేష్, కుసుమ కుమారస్వామి, కన్న గణేష్, శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన:కలెక్టర్



**ప్రజాపక్షం/నల్లబెల్లి (నర్సంపేట) :** నల్లబెల్లి మండలం గోవిందాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో, రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్ని తొందరగా తూకం వేసి రైస్ మిల్లులకు పంపాలన్నారు. రైతులు తమ ధాన్యంపై టార్పాలిన్స్ కవర్స్ కప్పే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి వారి అకౌంట్లో తొందరగా డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేస్తూ మిల్లులకు తరలించాలని తూకం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. క్రమపద్ధతిలో తూకం వేస్తూ మిల్లులకు తరలించాలని రైతులు నియమాల ప్రకారం తేమ శాతం వచ్చేలా చూడాలని సూచించారు. ధాన్యాన్ని ప్యాడి క్లీనర్లలో శుభ్రం చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎఓ అనురాధ, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డి ఎస్ ఓ కిష్టయ్య, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ట్యాంకర్ వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

**ప్రజాపక్షం/కొండపాకః** రాజీవ్ రహదారిపై చెట్లకు నీరు పోస్తున్న నీటి ట్యాంకర్ వాహనాన్ని కోళ్ల ఫీడ్ లోడుతో వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక శివారులో గౌరాయపల్లి స్టేజి వద్ద రాజీవ్ రహదారిపై శనివారం చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.రాజీవ్ రహదారి పక్కన ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్ వాహనాన్ని హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు అతి వేగంగా వెళ్తున్న లారీ ఢీ కొట్టి రోడ్డుకు కిందకు దూసుకెళ్లి చెట్టుకు ఢీ కొట్టింది.దాంతో లారీ డ్రైవర్ ప్రవీణ్ అందులోనే ఇరుక్కుపోయి తీవ్ర గాయాలకు గురయ్యాడు.సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్ చేరుకొని లారీ నుంచి డ్రైవర్‌ను బయటకు తీసి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఆయన పరిస్థితి విషయంగా ఉందని వైద్యులు తెలిపారు.

# బిర్సా ముండా నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** భగవాన్ బిర్సా ముండా నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ సేనాట్ హాల్ లో, విశ్వవిద్యాలయ ఎస్సీ,ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు అధ్యక్షతన భగవాన్ బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన "జన జాతీయ గౌరవ దివస్" కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని, భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అతి చిన్న వయస్సులో తన జాతి ప్రజల కోసం త్యాగం మరువలేనిది అన్నారు. బ్రిటిష్ దురహంకారనికి వ్యతిరేకంగా అయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శ అన్నారు. అంటే కాకుండా చదవు మాత్రమే విద్యార్థి ని కాపాడుతుంది అని, తల్లి తండ్రులు చాల కష్ట సుఖలునోర్చి మన పై ఆశలు పెట్టుకున్నారని, వాటిని ఒమ్ము చేయవద్దు అన్నారు. చదువు తో పాటు ఆంగ్ల బాష పై పట్టు, కమ్యూనికేషన్ నైపుణ్యాల పై పట్టు అవసరం అన్నారు. సెల్ ఫోన్ కు దూరంగా, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, జ్ఞానం, తెలివితేటలు, నీర్వీర్యం కావద్దు అన్నారు. జగురుకత తో ఉండాలి అన్నారు. కష్టపడే తత్త్వం పెంపొందించుకోవాలి అన్నారు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా జాతి మనుగడకోసం చేసిన పోరాట స్ఫూర్తి నేటి యువత కొనసాగించాలి అన్నారు. అయన స్మృత్యర్థం ఒక యూనివర్సిటీ కి, ఒక విమానాశ్రయానికి అయన పేరు పెట్టటం జరిగింది అని, 25 సంవత్సరాలు మాత్రమే జీవించిన వ్యక్తీ ఇంకా గుర్తించ బడటం చాల గర్వకారణం అన్నారు. మార్పు మన చేతిలోనే ఉంది అన్నారు. ఇటువంటి వేదికలు ఆ దీశగా ఉపయోగపడుతాయి అని అన్నారు. డాక్టర్ సారయ్య దొర మాట్లాడుతూ ఆదివాసుల రక్షణ కు, వారి భూముల రక్షణకు చాల చట్టాలు వచ్చయి అని, వాటి పట్ల అవగాహనా కలిగి ఉండాలి అని, ఆదివాసుల లో చాల నిర్లిప్తత ఉంది అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా ఆదివాసుల సంస్కృతి, హక్కులను కాపాడే క్రమమం లో ఎంతో మందిని చైతన్య పరిచి, ప్రభావితం చేసి నాగరిక జీవన విధాన్నికి విరుద్ధంగా ప్రాణ త్యాగం చేసాడని అన్నారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు సంయోజకులు గా వ్యవహరించారు.

## నిషేధిత గుట్కా పట్టివేత

### ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్



**ప్రజాపక్షం /వరంగల్ క్రైమ్:** తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కాను అక్రమంగా తరలిస్తున్న నిందితుడు మిర్జా సరీముల్లాహ్ బేగ్ ను పోలీసులు పట్టుకున్నారు. మిర్జా సరీముల్లాహ్ బే గ్ తన యాక్టీవ్ మోటార్ సైకిల్ మీదా నిషేధం గు ట్కా ప్యాకెట్స్ తరలిస్తుండగా ఎస్సై కిషోర్, బ్లూ కో ల్ట్స్ టీం పట్టుకొని అతని దగ్గర నుండి 13 వేల రూ పాయల విలువగల గుట్కాలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు.

## పోగొట్టుకున్న ఉంగరాన్ని దొరకబట్టి ఇచ్చిన ఆర్‌టిసి సిబ్బంది



**ప్రజాపక్షం / జనగామ :** ఓ ప్రయాణికురాలు పోగొట్టుకున్న ఉంగరాన్ని ఆర్‌టిసి సిబ్బంది దొగరబట్టి తిరిగి ఇచ్చారు. ఆర్‌టిసి జనగామ డిపో మేనేజర్ ఎస్ స్వాతి తెలిపిన వివరాల ప్రకారం జనగామ డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు టిజి 27 జడ్ 0038లో జెబిఎస్ నుండి జనగామకు వస్తుండగా ఓ మహిళ తన ఉంగరాన్ని పోగొట్టుకుంది. మధ్యాహ్నం 2.30 గంటలకు బస్సు జనగామలో దిగి వెళ్లిపోతూ ఉంగరం పోగొట్టుకున్న విషయాన్ని గుర్తించి బస్సులో పోగొట్టున్నట్లు కాల్‌సెంటర్‌కి ఫోన్ పోన్ చేయగా కండక్టర్ కె రాజు బస్సులో వెతికారు. ఆ మహిళ కూర్చున్న సీటు వద్ద వెతకగా రింగ్ దొరకడంతో డిపో ట్రాఫిక్ మేనేజర్‌కు తెలియపరచగా వారు ప్రయాణికురాలు భార్గవికి సమాచారం అందజేసి డిపోకు పిలిపించి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కండక్టర్ రాజును డిపో మేనేజర్ స్వాతి అభినందించారు.

## ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ఆదివాసి హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడి బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమ జ్వాలను రగిలించిన మహాయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం గోవిందరావుపేట మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ములుగు జిల్లా కమిటి సమావేశం రత్నం రాజేందర్ అధ్యక్షతన జరగగ పార్టీ కార్యాలయంలో బిర్సా ముండా జయంతి వేడుకలు జరిపారు ఈ సందర్భంగా సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ అదివాసీల భూములు అరణ్యాలు జీవన విధానలను కాపాడేందుకు బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసి గిరిజన సమాజానికి స్వాభిమానం స్వాతంత్ర్య స్ఫూర్తి నింపిన నాయకుడు ఆయన అని పేర్కొన్నారు ఆదివాసీలు ఎదుర్కొంటున్న అటవీ హక్కులు భూముల రక్షణ వనరుల వినియోగంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యుడు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి,వాసు,.చిట్టిబాబు,జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి బ్రహ్మచారి ప్రవీణ్ తీగల ఆగిరెడ్డి ,రవి,దామోదర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి శిఖరం బిర్సా ముండా



**ప్రజాపక్షం/నూగురు వెంకటాపురం:** ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల తొలి పోరాటయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం కమ్మరిగూడెం గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం నాయకులు పూనెం సాయి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ, నాడు బ్రిటిషర్లు అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధులు బీర్సా ముండా అని,తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన బిర్స ముండా చిన్నవయసులోనే కన్నుమూసిన, పది కాలాల పాటు అందరూ గుర్తు పెట్టుకునేలా బ్రిటిష్ వాళ్ళతో పోరాటం సాగించాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గొండ్వాన గ్రామ పెద్దలు పూనెం నాగేశ్వరావు, పర్షిక మోహనరావు, కార్యకర్తలు పర్షిక బాబురావు, వెంకటేష్, దిలీప్, రాజేష్, పార్థు, జస్వంత్, సబక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మైలి డిజి కరస్పాండెంట్ శ్రీనివాస్ వర్మపై చర్యలు తీసుకోవాలి

### పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పిడిఎస్‌యు విద్యార్థి నాయకులపై దుర్భాషలాడి దాడి చేసిన స్మైలి డిజి కరస్పాండెంట్ శ్రీనివాస్ వర్మ పైన ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. నవంబర్ 12న హనుమకొండ స్మైలీ డిజి పాఠశాలలో జరిగిన వివాదానికి సంబంధించిన విషయాలను మీడియాకు ముందు వివరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభల ప్రచారం నిమిత్తం నవంబర్ 12వ తేదీన స్మైలీ డిజి పాఠశాలకు కరస్పాండెంట్‌తో మాట్లాడడం కోసం వెళ్ళినట్లు తెలిపారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ వర్మ విద్యార్థి నాయకుల పట్ల వ్యవహరించిన, మాట్లాడిన తీరు సరిగా లేదన్నారు. తాము మాట్లాడుతున్న క్రమంలోనే వినిపించుకోకుండా అసభ్య పదజాలంతో తిట్టాడన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాచర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జామ మస్జిద్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా మహ్మద్ తాజొద్దీన్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని జామా మస్జిద్‌లో శనివారం ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో జామా మస్జిద్ నూతన కమిటీని ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మహ్మద్ తాజొద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండి ముజాఫర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మినహాజ్ బేగ్, కోశాధికారి మాజిద్, కార్యవర్గ సభ్యులుగా ఎండి ముతహర్ ఖాన్, ఎండి ఖమర్ పాష, తౌసీఫ్ అహ్మద్, ముషీర్ రహ్మాన్,మీర్జా సజ్జాద్ బేగ్,ఎండి నయ్యూమొద్దీన్, మహ్మద్ గయాస్, సయ్యద్ అన్వర్,సయ్యద్ సలీం,మహ్మద్ హాసీం, మహ్మద్ గఫార్, ఇస్తియాఖ్, ఎండి అజ్మత్, సాజిద్ అలి, ఎండి జుబేర్ ఖాన్, ఎండి పర్వేజ్,సలహాదారులుగా ఎండి మహమూద్ ఖాన్, షాహినుల్లా ఖాన్, ఎండి ఇర్షాద్ అహ్మద్, చాంద్ అహ్మద్ ఖాన్, మసూద్ ఖాన్, రహ్మత్ ఖాన్, ఎండి మహిబూబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ జామ మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తమ ఎన్నికకు సహాకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివెళ్ళిన ఎంఆర్‌పిఎస్ బృందం




**ప్రజాపక్షం/ములుగు:** ఈ నెల 17న ఎంఆర్‌పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ నిరసన మహా ప్రదర్శన బహిరంగ సభకు ఛలో ఢిల్లీ కార్యక్రమాలనికి ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగలో ఎంఆర్ఎస్ నాయకులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 7వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ముమ్మాటికి భారత రాజ్యాంగంపై జరిగిన దాడి అని, అణగారిన వర్గాల ప్రజలు ప్రజాస్వామిక మేధావులు, అంబేద్కరిస్టులు ఆలోచన చేయాలి. బయలుదేరి వెళ్ళిన వారిలో ఎంఎస్‌పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, ఎంఎస్‌పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరాటి రవీందర్, ఎంఆర్‌పిఎస్ వెంకటాపూర్ మండలాధ్యక్షుడు మోరే లింగస్వామి పాల్గొన్నారు.

## గుంతలమయంగా మారిన రోడ్డలను తక్షణమే నిర్మించాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గుంతలమయంగా మారని రోడ్డలను తక్షణమే నిర్మించాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని మాధన్నపేట రోడ్డులో ధర్నా కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈసంరదర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మాదన్నపేట రోడ్డు రోడ్డు, ఇతర రహదారులు పూర్తిగా గుంతల మయంగా మారాయి. ఆరోడ్ల నుండి ప్రయాణీకులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని, తక్షణమే ఆరోడ్లకు మరమ్మత్తులు చేపట్టి గుంతలను పూడ్చాలని కోరారు. గుంతల మయంగా రోడ్లు ఉండడంతో తరుచు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మత్తుల చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, పట్టణ,రూరల్, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వరాలయం ఆధ్యాత్మికతకు ప్రతీక

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ:** కంఠ మహేశ్వరాలయం ఆధ్యాత్మికతకు కేంద్రభిందువవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో గౌడ కులస్తులు నిర్మించనున్న కంఠ మహేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మాట్లాడారు. సమాజ అభ్యున్నతి కోసం దేవాలయాలు కేవలం ఆరాధన స్థలాలు మాత్రమే కాదు, ఐక్యతను పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలని అన్నారు. గౌడ కులస్తుల శ్రద్ధ, శక్తి, సంకల్పంతో రూపుదిద్దుకునే ఈ ఆలయం నెక్కొండకు మరో ఆధ్యాత్మిక చిరునామా కానుందని, ఈ దేవాలయం ద్వారా యువతలో ఆచార సంస్కృతులు మరింత పటిష్ఠ అవుతాయని, ప్రభుత్వంగా మత సంస్థల అభివృద్ధికి కావాల్సిన సహాయాన్ని అందించేందుకు మేము కట్టుబడి ఉన్నామని ఎంఎల్‌ఎ మాధవరెడ్డి పేర్కొన్నారు. కంఠ మహేశ్వరస్వామి ఆలయం నిర్మాణం గౌడ సమాజ ఏకగ్రీవ ఆశయమని, వారి దీక్ష, భక్తి ఈ నిర్మాణానికి బలమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మాదటి శ్రీనివాస్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిబి బండి శివకుమార్, గౌడ సంఘ నాయకులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరుస చోరీలను వెలికితీసిన నెక్కొండ పోలీసులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** తోపనపల్లి, బొల్లికొండ గ్రామాల్లో గత కొన్ని రోజులుగా వరుస చోరీలు చోటు చేసుకొని ప్రజల్లో భయాందోళనలు చెలరేగిన నేపథ్యంలో, నెక్కొండ పోలీసులు ధృడ చర్యలు తీసుకొని నిందితుడిని అరెస్టు చేశారు. పట్టుబడిన నిందితుడు బానోత్ అజయ్ కుమార్ (25), డ్రైవర్, బొల్లికొండ గ్రామ నివాసి, నిందితుడి వద్ద నుండి పోలీసులు 28 తులాల వెండి, 1 తులం బంగారం రికవరీ చేశారు. గతంలో కూడా అతనిపై పలు చోరీ కేసులు నమోదైనట్లు విచారణలో తేలింది. రికవరీ అనంతరం అజయ్ కుమార్‌ను మహబూబాబాద్ జైలుకు రిమాండ్ చేసినట్లు నెక్కొండ ఎస్‌ఐ మహేందర్ తెలిపారు.

# మానవత్వాన్ని చాటిన మల్లేశం

## క్యాన్సర్ బాధితుల కోసం విశేష విరాళం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఉత్తరప్రదేశ్‌లోని కేరింగ్ సోల్స్ ఫౌండేషన్ సంస్థకు తన సేవాభావాన్ని మరింత బలపరుస్తూ లర్నర్స్ ల్యాండ్ స్కూల్స్ అధినేత తాళ్ళ మల్లేశం స్వచ్ఛందంగా రూ.33,420 విరాళంగా అందించారు. నిస్సహాయుల పట్ల నిజమైన దాతృత్వాన్ని చాటిన మల్లేశంని సంస్థ ప్రతినిధులు, పలువురు అభినందించారు. ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యారంగ నాయకులు ఇలాంటి కార్యక్రమాలకు చేయూతనిస్తే, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ నిధులను క్యాన్సర్ బాధితుల సహాయార్థ సక్రమంగా వినియోగిస్తామన్నారు. మల్లేశం మాట్లాడుతూ భవిష్యత్‌లో కూడా సేవా కార్యక్రమాల్లో తన వంతు సహకారం నిరంతరం ఉంటుందన్నారు. సమాజానికి చేయూతనిచ్చే ప్రతి సేవలో తాను ముందు ఉంటానని, నా స్ఫూర్తి మరొకరికి మార్గం కావాలని కోరారు.

# పంట నష్టంపై కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమా..?



**ప్రజాపక్షం/ఖానాపూర్:** కమిషన్ల కోసం తండ్లాటపడే కాంగ్రెస్ నాయకులు ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టంపై సర్వే చేయడంలో విఫలమయ్యారని, పంట సర్వేపై చర్చకు రావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు రామస్వామి నాయక్, వేములపల్లి ప్రకాష్‌రావు, బత్తిని శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. ఖానాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వారు మాట్లాడుతూ ఖానాపురం మండలంలో 30వేల ఎకరాల ఆయకట్టు గాను 1890 ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగిందని మండల రైతుల ముందు నిరూపించే దమ్ము కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. నర్సంపేట మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్‌తోనే నియోజకవర్గ వ్యాప్తంగా మరల పంట రీసర్వే జరుగుతుందని దీనిని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు వికృతి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రైతులకు న్యాయం చేయాల్సిన అధికార పక్ష నాయకులే మండలంలో నష్టం లేదని మాట్లాడుతున్నారంటే వారికి రైతులపై ఏ విధమైన మమకారం ఉందో అర్థమవుతుందన్నారు. గతంలోనే వీళ్ళ అవినీతి బాగోతాలపై ప్రెస్‌మీట్‌లు పెడితే దమ్ములేని నాయకులు మా సవాళ్లను స్వీకరించలేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రాసిన నష్టపరిహారం రైతుల పేర్లను గ్రామసభలో డిస్‌ప్లే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ సదర్ లాల్, నాయకులు మౌలానా, వల్లెపు శ్రీనివాస్, కాస ప్రవీణ్ కుమార్, మేకల కుమారస్వామి, సొంటి లక్ష్మణ్, భూక్య వెంకన్న, రెడ్డి నాగార్జున రెడ్డి, ఆబోతు అశోక్ యాదవ్, భూషబోయిన రాజు యాదవ్, గుడిపూడి నాగేశ్వరరావు, జాటోత్ బాలు నాయక్, గుగులోతు బాలు నాయక్, గుగులోతు సుమన్ నాయక్, ముద్దంగుల రవి, పోతురాజు కరుణాకర్, ఉడుగుల యాదవ్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిసి టివి కెమెరా ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌లలో 13 రోజుల ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఈ నెల 14 నుండి 26 వరకు ఎస్‌బిఐ ఆర్ ఎస్‌ఈటిఐ వరంగల్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేందుకు ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సిసిటివి కెమెరా ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌పై 13 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవంబర్ 14 నుండి 26 వరకు జరిగే ఈ శిక్షణలో 19 నుండి 45 ఏళ్ల మధ్య వయస్సు గల నిరుద్యోగులు, గ్రామీణ నేపథ్యంలోని యువత, సాంకేతిక రంగంలో ఉపాధి ఆశించే వారు పాల్గొనవచ్చునని, శిక్షణతో పాటు భోజనం, వసతి ఉచితంగా అందించబడతాయని, అభ్యర్థులు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య 9704056522, 9849307873 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు కిషోర్ సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాళీ ప్రసాద్ రావు



**ప్రజాపక్షం/నడికూడ :** పరకాల నియోజకవర్గం నడికూడ మండల్ కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన 70వ బూత్ అధ్యక్షులు వేముల లలిత విజయ, కృష్ణమూర్తి గౌడ్ కూతురు అమూల్య, హరికృష్ణ గౌడ్, వెలుపుల అనసూర్య మోహన్ కూతురు అనూష సాయి, ఇనుగుర్తి దామోదర్ లలిత గారి కుమారుడు కిరణ్ కుమార్‌స్వాతి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను బీజేపీ రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద రావు ఆశీర్వదించి కానుక అందజేసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే డాక్టర్ జగదీష్ బాబు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవి, స్కై విద్యాసంస్థల చైర్మన్ ఎం. కుమార్ యాదవ్, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధీర్, నాయకులు సిద్ధం నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యవస్థను నీరుగారుస్తున్న మోదీ ప్రభుత్వం



**ప్రజాపక్షం/ వరంగల్ :** రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన ఎన్నికల వ్యవస్థను నీరుగార్చి తమకు అనుకూలంగా మార్చుకొని, అధికారమే పరమావధిగా మోదీ ప్రభుత్వం పనిచేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సదస్సును జిల్లా నాయకుడు కుసుంబ బాబురావు అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉన్నట్లు స్పష్టంగా కనబడుతున్నదని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో 65 లక్షల ఓటర్లను తొలగించి అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ ను తమకనుకూలంగా తయారు చేసుకొని తక్కువ ఓటింగ్ పొందినప్పటికీ ఎక్కువ సీట్లు గెలిచినట్లు ప్రకటించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమన్నారు. . ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు కలకొట్ల యాదగిరి, మహమ్మద్ మసూక్, దామ సాంబయ్య, మహమ్మద్ అల్లి సాహెబ్, జన్ను రమేష్, సొల్లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాల సందర్శించిన ఎంఇఒ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొత్తూరు గ్రామంలోని ప్రీ ప్రైమరీ పాఠశాలను ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తరగతి గదుల నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బిల్లా రాజేంద్రప్రసాద్, కందగడ్డ శ్రీనివాస్ చారి, జ్యోతి, సురేఖ, ప్రీ ప్రైమరీ పాఠశాల టీచర్ అనిత, ఆయా రజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయస్వామి దేవాలయములో మహాయాగం



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** హనుమకొండ పద్మాక్షి రోడ్ లోని శ్రీ హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం హనుమాన్ స్వామి వారికి ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు పంచామృతాభిషేకము చెందిన సేవ అలంకరణ అర్చన నిర్వహించారు. అలాగే ఉదయం 10 గంటలకు 108 జంటలతో శివలింగమునకు పంచామృత అభిషేకము, మాన్య సూక్త సుదర్శన మహా యాగము అర్చకులు ఆరుట్ల రామాచారి భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ దాత సుంకరి నరేందర్ దంపతులు సాయి జూలర్స్ వారు అన్న ప్రసద దాతలుగా నిలిచి నారు. ఆలయ చైర్మన్ బెండల అర్జున్ రావు దంపతులు, అన్నదాన కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ దంపతులు, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ దంపతులు, అంబటి నరేంద్ర దంపతులు, క్రరు దశథ్ కుమార్ దంపతులు, గంద్రాతి సుధాకర్ దంపతులు, సదానందం, సమ్మయ్య, శంకర్ ఈ సుదర్శనయ యాగంలో పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఈనెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ మహాసభ వాల్ పోస్టర్లను శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా ముదిరాజ్ ఆత్మ గౌరవ ఎజెండా అన్నారు. రాష్ట్రంలో బీసీ.డీలో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలన్నారు. గౌడ కులస్థులు, నేతన్నలకు 50 ఏళ్ల వృద్ధాప్య పింఛన్‌ను 50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు ఇవ్వాలన్నారు. తె ఈ కార్యక్రమంలో ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షుడు కనుకుట్ల యాకయ్య ముదిరాజ్, రాయపర్తి సొసైటీ కార్యదర్శి చెవు యాకయ్య ముదిరాజ్, కొల్లంపల్లి సొసైటీ అధ్యక్షుడు మిట్టపల్లి వెంకటనాథం ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రం



ప్రజాపక్షం/గజ్వేల్:కార్తీక మాస పర్వదినాల సందర్భంగా శనివారం ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రం భక్తులతో పోటెత్తింది. క్షేత్రానికి భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, హరిద్రా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి సతీసమేతులైన శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, స్వామి వారి కల్యాణాలు నిర్వహించారు. అలాగే క్షేత్రంలో హైదరాబాద్ కు చెందిన విద్యార్థులు నిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. అనంతరం ఆలయ చైర్మన్ రవీందర్ గుప్త ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. కాగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోగా, చైర్మన్ రవీందర్ గుప్త, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. తదుపరి సాయంత్రం ఆకాశ దీపారాధన మరియు కార్తీక దీపోత్సవం భక్తులతో జరిపించగా, అనంతరం కార్తిక మాస పర్వదినాలు, కార్తీక పురాణం ప్రత్యేకత తదితర వాటిని ఆలయ వేద పండితులు భక్తులకు వివరించారు.

# కలెక్టరేట్లో ఘనంగా శ్రీబిర్సా ముండా జయంతి వేడుకలు

## అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




ప్రజాపక్షం/సంగారెడ్డి:తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ అటవీ జాతుల స్వాతంత్ర సమర యోధుడు ,జానపద నాయకుడు ,భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలను శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన మహోన్నత పోరాటాన్ని స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత అటవీ జాతుల స్వాతంత్ర పోరాడానికి బిర్సా ముండా ప్రేరణాత్మక చిహ్నమని ఆయన జయంతి దేశవ్యాప్తంగా గౌరవంతో జరుపుకుంటున్నామన్నారు. ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని బ్రిటీష్ పాలనలో జరిగిన దోపిడీని బిర్సా ముండా అర్థం చేసుకున్నారని వివరించారు.అటవీ జాతుల హక్కులు ,గిరిజనుల అభ్యున్నతి స్వాభిమాన ,రక్షణ కోసం, బిర్సా ముండా చేసిన త్యాగాలు నేటికి ప్రేరణగా నిలుస్తున్నాయని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి ,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు దీపిక ప్రతిభ ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/కొడిపల్లి:మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పేట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు, తిరుపతి రావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గుమ్ముల వెంకయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# గురుకులాల్లో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి

## గురుకులాల కార్యదర్శి షఫీ ఉల్లా

ప్రజాపక్షం/గజ్వేల్:ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లోనూ అత్యుత్తమ విద్య, ఆధునిక సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మైనారిటీ గురుకుల సొసైటి సెక్రటరీ షఫీ ఉల్లా పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్ మైనారిటీ గురుకుల పాఠశాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చదువుతోనే ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి, సాధ్యపడుతుందని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కోరారు. 2016లో రాష్ట్రవ్యాప్తంగా 205 మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని, అనంతరం జూనియర్ కళాశాలలను కూడా ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం రూ లక్షా 20 వేలు వ్యయం చేస్తూ ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. సమస్యలు ఉంటే వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ప్రిన్సిపల్ సుధారాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు కిలిమంజారో శిఖరం అధిరోహించడంతో పాటు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఐఓ నాగలక్ష్మి, రీజినల్ కోఆర్డినేటర్ బహుమతి, హజ్ కమిటీ సభ్యుడు జాఫర్ ఖాన్, మాజీ కౌన్సిలర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా పుస్తక ప్రదర్శన

ప్రజాపక్షం /సంగారెడ్డి :జిల్లా గ్రంథాలయ సంస్థ సంగారెడ్డి యందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ,కార్యదర్శి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలో పూర్వము నుండి నేటి వరకు పుస్తకాల ప్రాముఖ్యత లభ్యత ఉపయోగం ,పఠన ఆసక్తి ఒక పుస్తకానికి ఉండే ప్రాధాన్యత గురించి సమీక్ష వంటి అంశాలను వ్యక్త పరచడం జరిగింది. పుస్తక ప్రదర్శనలో బహు భాషా పుస్తకాలు తెలుగు ,ఆంగ్లం, ఉర్దూ ,హిందీతో పాటు దాతలు బహూకరించిన పోటీ పరీక్షల సాహిత్యం ,ఆయుర్వేదం న్యాయ సంబంధిత పుస్తకాలు ఉంచబడినవని వాటిని గ్రంథాలయ అధ్యక్షులు పాఠకులు ,సాహితీ మూర్తులు ,పాఠశాల బాల బాలికలు తిలకరించారు. గ్రంథాల సిబ్బంది శ్రీనివాస్ ,ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మి , సావిత్రి ,కృష్ణమూర్తి, నాగరాజు తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన కమలాకర్

ప్రజాపక్షం/హత్నూర: హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన గునుకుంట్ల కమలాకర్ తెలంగాణ జాగృతి సంస్థలో చేరారు. గత కొంత కాలంగా భారతీయ జనతా పార్టీలో పనిచేసిన కమలాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం జాగృతి నాయకులు ఆహ్వానం మేరకు శుక్రవారం జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతిలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ 2012 సంవత్సరము నుండి 2013వరకు సంగారెడ్డి జిల్లా విద్యార్థిని భాగం అధ్యక్షుడిగా పని చేశానన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో జాగృతి సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన న్యాయమూర్తి



ప్రజాపక్షం/నర్సాపూర్:జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆదేశాల మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో పోస్ట్ మెట్రిక్ కాలేజ్ గిరిజన బాలికల వసతి గృహంలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలోన్యాయమూర్తి ఎం.హేమమలత మాట్లాడుతూ, బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంజరిగింది.ఈకార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, హాస్టల్ వార్డెన్ లలితా బాయ్, లీగల్ సర్వీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాలపై... ప్రత్యేక దృష్టి

## పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్



ప్రజాపక్షం/గజ్వేల్:రోజురోజుకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం కొడకండ్ల వద్ద రాజీవ్ రహదారి నుండి తిప్పారం రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ వివిధ అంశాలను ఆయన దృష్టికి తేగా, వెంటనే హెచ్చరిక బోర్డులు, స్టాపర్స్, వేగపరిమితి బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యంగా రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని అన్నారు. రాజీవ్ రహదారిపై గల ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోనుండగా, నిబంధనలు ఉల్లంఘించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# చోరీ చేసిన బైక్‌కు నిప్పు..



ప్రజాపక్షం/రామాయంపేట:చోరీ చేసిన బైక్‌కు నిప్పంటించడంతో మంట ల్లో బైక్ పూర్తిగా ధ్వంసమైంది. పోలీసుల కథనం ప్రకారం దొంగిలించిన బైక్‌ను పట్టణ శివారులోనికెసిఆర్ కాలనీ వెనుకాల శనివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌కు నిప్పంటించారు. అటుగా వెళ్తున్న వ్యవసాయదారులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ బాల్‌రాజ్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గత రెండు రోజుల క్రితం బిసి కాలనీలో చోరీకి గురైన వాహనంగా పోలీసులు గుర్తించారు. బిసి కాలనీలో ఇద్దరు వ్యక్తులు బైక్‌ను దొంగిలిస్తుండగా సిసి పుటేజిలో రికార్డయిందని నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# అయ్యప్ప స్వాముల మాలాధారణ

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు శనివారం గురు స్వాములు తాడెం రామచంద్రం, ప్రదీప్ రెడ్డి, ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించారు. 41 రోజుల పాటు అయ్యప్ప స్వామికి ధూప, దీప నైవేద్యాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప దీక్ష చేపడతామన్నారు. అనంతరం అయ్యప్ప ఇరుముడితో శబరిమలకు బయలుదేరుతామని తెలిపారు. ఆ అయ్యప్ప దయ గ్రామ ప్రజలపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, యాదగిరి, మణికంఠ, శ్రీకర్, పంజా శ్రీను, మనోహర్, హరీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా అథ్లెటిక్స్ జట్టు మేనేజర్‌గా నిర్మల



ప్రజాపక్షం/అల్లాదుర్గం:ఉమ్మడి మెదక్ జిల్లా అథ్లెటిక్స్ జట్టు మేనేజర్ గా ఏ.నిర్మల పిఈటి ని నియామకం చేసినట్లు పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి ఆర్ నాగరాజు తెలిపారు. ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి 17 సంవత్సరాల లోపు బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు మేనేజర్ గా ఏ నిర్మల ఎంపికయ్యారు. అల్లాదుర్గం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పిఈటి గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నా ఎంపికకు సహకరించిన జిల్లా విద్యాధికారి విజయ, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వహక కార్యదర్శి ఆర్ నాగరాజు, ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి దేవానంద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడ్లు కొనుగోలు చేయాలని కలెక్టర్‌కు మొర

**ప్రజాపక్షం/హత్నూర:**మా వడ్లు కొనుగోలు చేయాలని సిరిపురం గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌కు మొర పెటుకున్నారు. వీరు మొనటి వరకు వచ్చిన తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వడ్లు కొన్ని మొలకెత్తగా ,మరికొన్ని పూర్తిగా తడసి పోవడం జరిగిందని తెలిపారు. మొలకలెత్తెన దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయడం లేదని ఆ దాన్యాన్ని కొనుగోలు చేసే విదంగా చూడాలని శనివారం సంగారెడ్డి కలెక్టర్ ను సిరిపురం రైతులు కోరారు . ఈ సందర్భంగా వారు తడిసిన దాన్యం మొలకలోచిన వడ్లు మా నుండి కొనుగోలు చేయకుంటే మా బతుకులు రోడ్డున పడతాయని ఎలాగైనా మా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలో మా దాన్యాన్ని తీసుకోవడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ రైతులున్నారు.

## 17 నుండి పత్తి కొనుగోళ్లు బంద్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భారత పత్తి సంస్థ (సిసిఐ) పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలను సడలించే వరకు ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోళ్లు, ప్రయివేట్ కొనుగోళ్లు పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరూ ఈ విషయాన్ని గమనించి, సోమవారం నుండి అనగా 17 నుండి రైతులెవరూ పత్తి జిన్నింగ్ మిల్లులకు తమ పత్తిని తీసుకురావద్దని తెలియచేశారు. సిసిఐ కి పత్తి అమ్ముకునే రైతులు, తమ స్లాట్ బుకింగ్ చేసుకున్న కూడా పత్తి తీసుకు రావద్దని సూచించారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకు రావద్దని ఆయన తెలిపారు.

## పశువులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**పశువులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. శనివారం అక్రమంగా పశువులను తరలిస్తున్నరనే సమాచారం మేరకు మండలంలోని అంబట్ పల్లి గ్రామ శివారులో పట్టుకుని వారివద్దనుండి 8 ఎద్దులు,లేగదూడపు స్వాధీనం చేసకున్నట్లు తెలిపారు.కాటారం, దేవాదుల,బిట్టుపల్లి గ్రామాలకు చెందిన వారనితెలిపారు.వారిపైకేసునమోదుచేసిద ర్యాప్తుచేస్తున్నట్లుఎస్ఐపవన్‌కుమార్‌తెలిపారు.

## కోతుల,కుక్కల బెడదను నివారించాలని కమిషనర్‌కు వినతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న టి2 క్వార్టర్స్ లో కోతుల, పందుల, కుక్కల బెడదను నివారించాలని కోరుతూ, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు నూకల చంద్రమౌళి భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ

సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ అనంద్



**ప్రజాపక్షం/సంగారెడ్డి:**సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సాహ ముగింపు సభ సందర్భంగా నేడు నారాయణ ఖేడ్ కు బస్సు యాత్ర రాక నిర్వహిస్తున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ అనంద్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ ఉద్దేశించి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రను నిర్వహించి సిపిఐ పార్టీ ఇంటింటా గొంతును తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా నేడు నారాయణఖేడ్‌లో బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవలని పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత నిర్వహించుకోవడం జరుగుతుందని ఇంటికి ఒక మనిషి ,ఊరుకో బండి అనే పద్దతిలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు. అందులో భాగంగానే మెదక్ నుండి నారాయణఖేడ్ కు విచ్చేస్తున్న బస్సు యాత్రకి పార్టీ కార్యకర్తలు నాయకులు , సానుబూతి పరులు శ్రేయోభిలాషులు బస్సు యాత్రకి స్వాగతం పలికి అంబెద్కర్ చౌక్ వద్ద సమావేశం విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీగా దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆర్షించే దగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులుచిరంజీవి ,అశోక్, సతీష్, ప్రేమ్ పాల్గొన్నారు.

## సంకల్ప సిద్ధికి కార్తీకదీపం దోహదం



**ప్రజాపక్షం/గజ్వేల్:**సంకల్ప సిద్ధికి కార్తీకదీపం దోహదపడనుండగా, తేజోవంతమైన కార్తీకదీపం వెలిగిస్తే ఆ కుటుంబంలో శాంతి, ధనవృద్ధి, ఐశ్వర్యం, మోక్షం, సకల సంపదలతో తులతూగుతుందని శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. వర్గల్ క్షేత్రం వద్ద శనివారం సాయంత్రం జరిగిన కార్తీక దీపోత్సవం సందర్భంగా భక్తులనుద్దేశించి ఆయన మాట్లాడారు. పరమేశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో స్వామివారిని అర్చిస్తే అంతా మంచే జరుగుతుందని, అలాగే కార్తీక వెలుగులతో అజ్ఞానాందకారం తొలిగి జ్ఞానం సిద్ధిస్తుందని తెలిపారు. ఈ మహిమాన్విత మాసంలో ఈశ్వర ఆరాధన చేస్తే జన్మజన్మల పాపాలు తొలగి అనంతమైన పుణ్య ఫలాలు సిద్ధిస్తాయని, అంతేకాకుండా దీపారాధనతో పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతాన మల్లికార్జున క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, డాక్టర్ హరినాథ శర్మ మాట్లాడుతూ సత్సంకల్పంతో ఆనందమయ జీవితం గడపవచ్చని, ముఖ్యంగా మోక్షమార్గానికి దిక్సూచిగా పుణ్య స్థలాలు, పురాతన క్షేత్రాలు మార్గదర్శకం కల్పిస్తాయని స్పష్టం చేశారు. అంతేగాకుండా ఆధ్యాత్మిక శిఖరంగా సిద్ధాంతి శ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నిలుస్తుండగా, లోక కళ్యాణార్థమై నిర్వహించిన ఈ కార్తీకదీపోత్సవంలో పాల్గొన్న భక్తులకు అంతా మంచే జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, ఆర్డీవో చంద్రకళ పాల్గొన్నారు.

## వివిధ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :**శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పటాన్‌చెరు, జహీరాబాద్ పట్టణాల్లోని వివిధ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజల శాంతి భద్రతలే ప్రథమ కర్తవ్యము అని జిల్లా వ్యాప్తంగా ప్రజా శాంతికి భంగం కలిగించే ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా కమ్యూనిటీ కాంటాక్ట్ నాకాబంధీ వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వీకర్ సెక్షన్ కాలనీ రామేశ్వరం బండా గ్రామంలో ఇతర జిల్లాలకు ,రాష్ట్రాలకు చెందిన వలసదారులు అధిక సంఖ్యలో నివాసముంటున్నారని ,వివిధ రాష్ట్రాల ,జిల్లాలకు చెందిన వ్యక్తులు నివసించడం వలన నేరస్తులు తల దాచుకొనే అవకాశం ఉంటుందని ,ఈ ప్రదేశంలో దొంగిలించిన ఆస్తులు అనుమానస్పద వస్తువులు నిల్వ చేయడానికి అవకాశం ఉంటుందని పటాన్‌చెర్వు డిఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంల సుమాఉ 220 మంది పోలీసులతో మొత్తం కాలనీని 4 బాగాలు అవుటర్ కార్డన్లు, హోల్టింగ్ పాయింట్ కట్ ఆఫ్ పాయింట్లు శోదనా బృందాలుగా విభజించి ఈ రోజు తేది 15.11. 2025 నాడుఉదయం 4.30 గంటలకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్చ్‌లో 205 అనుమానితులను పాపిలాన్ డివైజ్ ద్వారా పరిక్షించి అందులో 4,వ్యక్తులు, గతంలో నేర చరిత్ర గల వ్యక్తులను గుర్తించడం జరిగింది. 62మోటర్ సైకిళ్లు, 17 ఆటోలు, ఒక కారు అనుమానాస్పదంగా స్వాదీనం చేసుకొని 15 వాహనాలకు జరిమానా విధిస్తూ 17వాహనాల పెండింగ్ చలాన్లు క్లియర్ చేయించడం జరిగిందని తెలిపారు.

## శివలింగ నవగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న గణపతి, శివలింగ, నవగ్రహ, అష్టబలిపీఠ ప్రతిష్ఠాపనతో పాటు కుంభాభిషేక మహోత్సవాలు రెండవ రోజు శనివారం ఘనంగా కొనసాగాయి. ఆలయ ప్రాంగణం శివనామస్మరణలతో, హరినామ గోషాలతో మారు మ్రోగింది. తెల్లవారుజామునే వేదపండితులు మంగళ వాద్య నాదాలతో నిత్య హోమాదులను ప్రారంభించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులకు అష్టోత్తర శతకలశ కుంభాభిషేకం నిర్వహించగా, విగ్రహ మూర్తులకు దాన్యసేనాది వాసం వేడుక ఎంతో వైభవంగా జరిగింది. సహస్రలింగార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. నేడు ఉదయం 6 గంటలకు గణపతి, నవగ్రహ, శివలింగ, అష్టబలిపీఠ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల రాకపోకలకు, సకల ఏర్పాట్లకు వాలంటీర్లు కృషి చేస్తున్నారు. ఆలయం చుట్టుపక్కల విద్యుత్ దీపాల అలంకరణతో కనువిందు చేస్తున్నాయి.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారుల పరిశీలన



**ప్రజాపక్షం /కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకై విద్యుత్ జిల్లా విద్యుత్ అదికారి లక్ష్మ ణ్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. అనంతరం ప్రజలతో కలిసి గ్రామంలో సమస్యలను నేరుగా పరిశీలన చేసి దిగువ అధికారులకు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రదానమైన సమస్య ట్రాన్స్ఫార్మర్ ఇండ్ల మధ్యలో ఉండడంతో మనుషులకు ప్రమాదకరంగా మారి పశువులు మృతి చెందుతున్నాయని తెలిపారు. వెంటనే ట్రాన్స్ఫార్మర్ షిఫ్ట్ చేయాలని ,పాత స్తంబాలను మార్చాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి వీరారెడ్డి మండల విద్యుత్ అధికారి సిద్ధ లైన్మన్ హాలీం ,స్థానిక గ్రామ యువకులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గురుకుల పాఠశాలలో స్కౌట్ ,గైడ్స్ ముగింపు ఉత్సవాలు

**ప్రజాపక్షం/మునిపల్లి :**జిల్లాలోని మనిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్కౌట్స్ ,గైడ్స్ శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవాలు జరిగాయి. విద్యార్థులు వారం రోజుల పాటు నేర్చుకున్న నైపుణ్యాలను ప్రతిభావంతంగా ప్రదర్శించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు సీఎంఓ వెంకటేశం మునిపల్లి మండల విద్యాధికారి బీమ్ సింగ్ తెలంగాణ రాష్ట్ర స్కౌట్స్ ,గైడ్స్ కమీషనర్ మోహన్‌రావు, భారత మాతాజీ అమర జ్యోతి జిల్లా స్కౌట్స్ ,గైడ్స్ కార్యదర్శి మాదవ రెడ్డి, జిల్లా కమీషనర్ అంజ గౌడ్, హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఈ కార్యక్రమానికి అద్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ సురభి చైతన్య మాట్లాడుతూ స్కౌట్ గైడ్స్ శిక్షణ శిక్షణ సేవాబావం , నాయకత్వం వంటి ముఖ్య గుణాలను పెంపొందిస్తుందన్నారు. మా విద్యార్థులు ఈ శిక్షణ లో చూపించన నిబద్ధత ప్రశంసనీయమన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ సేవ కు సమాజ సేవకు దారచూపే విలువలు స్కౌట్స్ ,గైడ్స్ ద్వారా విద్యార్థులో ఏర్పడడం అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సందర్భంగా డ్రిల్ ఫస్ట్ ఎయిడ్ నైపుణ్యాలు అత్యవసర పరిస్థితులో స్పందించే పద్ధతులు కాంపింగ్ నైపుణ్యాలు సమాజసేవ చర్యలు వంటి అంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని అద్యాపకులుస్కౌట్స్ ,గైడ్స్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

## శరవేగంగా ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ప్రజాపక్షం/నర్సాపూర్:**తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. ఈ ఆన్‌లైన్ ప్రక్రియను ఉపయోగించుకొని కార్యదర్శులు సభ్యత్వాన్ని త్వరితగతిన పొందాలని ఫోరం జిల్లా కార్యదర్శి కాయితి సంతోష్ కార్యదర్శులకు పిలుపునిచ్చారు. ఈ రోజు జిల్లాలోని శివంపేట మరియు నర్సాపూర్ మండలాల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ నర్సాపూర్ యూనిట్ అధ్యక్షుడు మరియు ఎస్‌డబ్ల్యూఒ ఫోరమ్ అధ్యక్షులు శేషాచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, కార్యదర్శులకు సభ్యత్వ నమోదు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శేషాచారి మాట్లాడుతూ, సంస్థాగత బలం కోసం సభ్యత్వం తప్పనిసరని నొక్కి చెప్పారు. మిగిలిన మండలాల్లోని కార్యదర్శులు కూడా ఎలాంటి జాప్యం చేయకుండా త్వరగా ఆన్‌లైన్ ద్వారా సభ్యత్వాన్ని పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శివంపేట, నర్సాపూర్ మండలాల పంచాయితీ కార్యదర్శులు పాతూరి రవి, ప్రవీణ్, శ్రీనివాస్, దేవేందర్, చంద్రశేఖర్, బషీర్, జి.రమేష్, ఏ.సంతోష్ కుమార్, జె.రాఘవేంద్ర, ప్రమోద్, యుగంధర్, రాజు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వం ధ్యేయం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు

**ప్రజాపక్షం/మంగపేట/ఏటూరు:** నాగారం మండలంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. శనివారం మండల పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని షాపేల్లి గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి సీతక్క దృష్టికి తీసుకుని వెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని స్థానిక నాయకులు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వినయ్ కుమార్, మండల నాయకులు కుక్కల రాములు, గంపల శివకుమార్, మదరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బత్తిని శివ

**ప్రజాపక్షం/గణపురం:** జాతీయ బిసి సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బత్తిని శివశంకర్ గౌడ్ ను నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ తెలిపారు. జాతీయ బిసిసంక్షేమ సంఘం ఆర్ కిష్టయ్య ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు. గణపురం మండల కేంద్రానికి చెందిన బత్తిని శివశంకర్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ మండల అధ్యక్షులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కల్లుగీత కార్మిక సంఘం జయశంకర్ జిల్లా అధ్యక్షులుగా పని చేశాడన్నారు. బిసి ఉద్యమం బలోపేతానికి జిల్లాలో కృషి చేస్తున్నందుకు గాను ఈ పదవి ఇచ్చినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఆర్.కిష్టయ్య కు రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్ బ్యాడ్మింటన్ క్రీడా సామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని బాల్ బ్యాడ్మింటన్ క్రీడ సామాగ్రిని జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసన పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలపై మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, మంద మహేష్ మండల నాయకులు మిట్ట కుమారస్వామి, ఐయిత నరేష్, కుక్కమూరి రమేష్, మాదాసు మొగిలి, భూక్యహరిలాల్ బాల్ బ్యాట్మెంటన్ టీం చందర్ గౌడ్, రవీందర్, సతీష్, సాగర్, తిరుపతి, మల్లేష్ యాదవ్, దుర్గయ్య, రాజకుమార్, శివ, బడికి స్వామి, నామల కుమార్, ఆర్కే వెన్నెల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బిర్సాముండా 150 జయంతి వేడుకలు





**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో శనగకుంట గ్రామంలో బీర్స ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి బిర్సా ముండా చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఘనంగా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ, బిర్స ముండా ఆదివాసీ మొదటి తరం స్వతంత్ర సమరయోధుడు స్వాతంత్ర పోరాట యోధుడు 19వ శతాబ్దం చివరలో బీహార్ ఝార్ఖండ్ అడవి ప్రాంతాలలో బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా పోరాడిన బిర్స ముండా 1875 నవంబర్ 15న జన్మించారు. కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతినీ ఆదివాసిల ఆత్మగౌరవ దినోత్సవంగా జరుపుకోవాలని కోరుతూ బిర్స్ ముండా 1900 జూన్ 9న మరణించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు, గ్రామ పెద్దలు తోలేం నాగబాబు, తోలేం వెంకన్న ఎట్టి రవీందర్, తోలేం నరసింహారావు, పెసా మోబిలైజర్ జిగట్ట శ్రీను, మాజీ ఎంపీటీసీ నర్సక్క, ఆక తిరుమల్ రావు, తోలేం సుధాకర్, పెద్దల రాంబాబు, పెద్దల దేవేందర్, ఎట్టి నవీన్, ఇరుప అరుణ, బోదెబోయిన లత, తాటి సతీష్, ఎట్టి శేషయ్య, నాగరాజు, బాలకృష్ణ, నరేష్, రాంబాబు, నాగేంద్ర పాల్గొన్నారు.

**మంగపేట/తాడ్వాయి:** తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ లో కార్యదర్శి శ్వేత పేసా మొబైలైజర్ గొంది రమేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామసభ లో మేడారం జాతరకు ఊరట్టం ప్రాంతంలో నిర్వహించే బెల్లం దుకాణం కొబ్బరి దుకాణాలు కోళ్ల దుకాణాలు మద్యం దుకాణం లు మొత్తం గ్రామపంచాయతీ కి ఇవ్వాలి అని తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కు పంపారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు చేర్ప వెంకట నర్సయ్య, కోటే రామయ్య, చేర్ప రవీందర్, గొంది సాంబశివరావు, పాయం నాగరాజు, చర్ప చంద్ర శేఖర్, చర్ప వీరమోహన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కోత కొనుగోలుపై జాగ్రత్తలు

### తహసీల్దార్ సత్యనారాయణ స్వామి

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని వివిధ గ్రామాల రైతులు ధాన్యం కోత కొనుగోలుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి తెలిపారు. శనివారం మండల కేంద్రం లోని వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య అధ్యక్షత న వరి కోత యజమానులకు ధాన్యం కోత, కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు అయిన నీడ సౌకర్యం, ఎలక్ట్రానిక్ తూకం మెషిన్, తాగు నీరు,టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య మాట్లాడుతూ వరి బ్లోయర్ ఆన్ లో ఉండాలని, మెషిన్ ఆర్ పి ఎం 18 20 ఉండాలని.గేర్ పొసిషన్ ఎమోడ్‌నుండి బి1 కు ఉండే విధంగా వరి కోతలు చేయాలని, తద్వారా తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం వస్తుందని తెలిపారు, వరి కోత యజమానులు, రైతు సోదరులు ఈ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఎ గ్రేడ్ వరి క్వింటాల్ కు 2389 రూపాయలు, కామన్ రకం 2369 రూపాయలు మరియు సన్న ధాన్యంకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని రైతులకు సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నవి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయి కుమార్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారులు పవన్ కళ్యాణ్, కళ్యాణ్, అమూల్య, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి ఒక ఎంబిబిఎస్‌ని నియమించాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఐఎంఎ, ఎన్ఎంసి వాళ్లకు దమ్ము, ధైర్యం ఉంటే ప్రతి గ్రామానికి ఒక ఎంబిబిఎస్‌ని నియమించాలని ఆర్ఎంపి, పిఎంపిజిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ అన్నారు. శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్‌లో మండల ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్ఎంపిలపై జరుగుతున్న ఐఎంఎ దాడులకు నిరసనగా విలేకరుల సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ ఐఎంఎ, ఎన్ఎంసి వాళ్లకు దమ్ముంటే ప్రతి గ్రామంలో ఒక ఎంబిబిఎస్ డాక్టర్ నియమిస్తే తాము ఊరుకుంటామన్నారు. అంతేగానీ అల్పకులు ఆర్ఎంపీలపై మీ ప్రతాపం సరికాదన్నారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తా ప్రాంగణంలోని అంబేదకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి రఘు, బాధ్యులు సతీష్, శ్రీను, సుధాకర్, చరణ్, ప్రభాకర్, వాసు, శ్రీశైలం, వెంకటయ్య, అశోక్, రాంచందర్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# చట్టప్రకారం బాల్య వివాహాలు నేరం

### మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి



**ప్రజాపక్షం/కాటారం;** బాల్య వివాహాలు చట్ట ప్రకారం నేరమని మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి అన్నారు.శనివారం మండలంలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో శిశు సంక్షేమ శాక ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు తీవ్రమైన సామాజిక సమస్య అన్నారు.చిన్నారుల భవిశ్యత్తును దెబ్బతీసే చర్య అని చట్ట ప్రకారం బాల్య వివాహాలు నేరమని వాటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ ముంపదకు రావాలని అన్నారు.చిన్నారులు ఏదేని ప్రమాదంలో ఉన్నప్పుడు 1098 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలని అన్నారు.విద్య భద్రత,ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక,సిహెచ్ ఎల్ ఓఆర్డినేటర్ గుర్రం తిరుపతి,అనూష,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్,ఉపాధ్యాయులు, విద్యార్థిణీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్,ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రంలో వినాయక మెడికల్ షాప్, ప్రథమ చికిత్స కేంద్రాన్ని మండలం లోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన భూంపల్లి కిషన్ రావు ఆర్ఎంపి ఏర్పాటు చేశారు. మెడికల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స మందులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఆర్ఎంపి పిఎంపి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ కుమార్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకల రాయకొమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గుర్రపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# హేమచలంలో కార్తీక మాస ఏకాదశి ఉత్సవం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో వెలసిన అతి పురాతన ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమాచల శ్రీ లక్ష్మీనృసింహస్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో శనివారం కార్తీక మాసం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు పాలు పండ్లు ప్రసాదం వితరణ చేపట్టారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్ మహేష్, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, ఈశ్వర్ చందు శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరికి రిమాండ్

**ప్రజాపక్షం/కాటారం;** మండలంలోని దేవరాంపల్లి గ్రామంలోని అనంతుల రాజసమ్మయ్యకు చెందిన కిరాణం దుకాణంలో దొంగతనం చేసినిద్దరిని శనివారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.వివరాలిలా ఉన్నాయి దేరాం పల్లి గ్రామంలోని కిరాణం దుకాణంలో గోపాలపూర్ గ్రామానికి చెందిన ఆకుదరి శ్రీకాంత్,దుర్గం బద్రినాథ్ లను విచారించగా దొంగతనం తాజాగా చేసిన దొంగతనంతో పాటు మరిన్ని చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు.వారివద్దనుండి 8300 నగుదురెండు మొబైల్ ఫోన్లు,నాలుగు ట్రాక్టర్ బ్యాటరీలు,ఒక హోం థియోటర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# బిహార్ ఎన్నికల ఫలితాలు హర్షణీయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బిహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 205 ఎన్‌డి గెలుపొందడం హర్షణీయమని బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ అన్నారు. శనివారం బచ్చన్నపేటలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా బిజెపి పార్టీ, నరేంద్ర మోదీ పాలనకు సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో ప్రజలుబిజెపి వైపు గతంలోనే మొగ్గు చూపారని, బిహార్ ఎన్నికల పలితాలతో మరింత ప్రజలు పార్టీకి దగ్గర కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కాటన్ మిల్లులకు పత్తిని తీసుకురావద్దు

**ప్రజాపక్షం/చిట్యాల:** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) వారు పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలను సడలించే వరకు ఈనెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోళ్లు మరియు ప్రయివేట్ కొనుగోళ్లు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్టుగా జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి ఆదేశాల మేరకు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి శనివారం రైతులకు తెలిపారు. జిల్లాలోని, ఉమ్మడి చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల పత్తి రైతులు ఇట్టి విషయంను గమనించి, సోమవారం అనగా ఈనెల17 నుండి రైతులెవరూ పత్తి జిన్నింగ్ మిల్లులకు తమ పత్తిని తీసుకురావద్దని చిట్యాల ఏఎంసి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి ఓ ప్రకటనలో తెలిపారు. సిసిఐకి పత్తి అమ్ముకునే రైతులు, తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని సూచించారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకు రావద్దని తెలిపారు.

## నల్లా రంగారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం: మోకు కనకారెడ్డి

**ప్రజాపక్షం/జనగామ:**సిపిఎం సీనియర్ నాయకులు నల్లా రంగారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఈ నెల 5న జనగామ మండలంలోని పెద్దరాంచర్ల గ్రామంలో నల్లా రంగారెడ్డి మృతి చెందగా శనివారం సంస్మరణ సభ నిర్వయించారు. ఈ సభకు పొత్కనూరి ఉపేందర్ అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 25 ఏళ్లుగా నల్లా రంగారెడ్డి పార్టీ ఎదుగుదల కోసం కష్టపడి పనిచేశారన్నారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి తీరణి లోటన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఆయన పోరాటాలు చేశాడన్నారు. ఆయన ఆశయాలను సాధిస్తామన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాష్, బాల్నె వెంకటమల్లయ్య, పంతం సాయిప్రసాద్, లక్ష్మి నర్సింహ్మారెడ్డి, మాదోజు రామచొక్కం, సింగరి వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలలో ప్రతిభ కనబరిచిన పాలకుర్తి విద్యార్థులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 సంవత్సరాల విభాగంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డి క్రీడోత్సవాలలో పాలకుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారని పాఠశాల హెచ్‌ఎం శోభారాణి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సిబిఐ మాజీజెడిలక్ష్మి నారాయణ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని ఆమె తెలిపారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరక్టర్ మామిండ్ల సోంమల్లు, తదితరులు అభినందించారు.

## ఈనెల 30న జిల్లా మహాసభ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈ నెల 30వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించి మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నకిర్త యాకయ్య, జిల్లా కార్యదర్శి సాదం రమేష్, మండల అధ్యక్షుడు ఐలేష్, మండల కార్యదర్శి రమేష్, ఐలయ్య, యుగంధర్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో శనివారం కొడవటూర్ సిద్ధులగుట్ట డైరక్టర్, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు వల్లాల సత్యనారాయణ కూతురు వివాహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, మండల ఇంచార్జి హరిబాబు, సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావ్యశ్రీ బాపురెడ్డి, రవీందర్ రెడ్డి, బాలరాజు, శ్రీనివాస్, బాలరాజు, కరుణాకర్ రెడ్డి, క్రాంతి, వెంకన్న, నాగేష్, రమేష్, పోచయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపును స్వాగతిస్తున్నాం

### స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెలే తాటికొండ రాజయ్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** హైధరాబాద్‌లోని జూబ్లిహిల్స్ జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపును స్వాగతిస్తున్నామని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బిహార్‌లో 110 స్థానాలలో తిరిగి ప్రచారం చేస్తూ కేవలం 6 స్థానాలు మాత్రమే గెలిచారని, దీంతో ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రంను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే గ్రామాలలో తిరుగకుండా అడ్డుకునేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుమార్‌గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ విజయ్, నాయకులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబందనలు పాటిస్తు బాటసారులకు ఇబ్బందులు లేకుండ సహకరించాలని అలాగే ప్రతి దుకాణదారుడు షాపులో సేవ్ అండ్ సేఫ్టి కోసం సిసి కెమోరాను దుకాణంలోన బైటా రోడ్డు కనిపించేలా ఏర్పాటు చేసుకోవాలని హుస్నాబాద్ సిఐ కొంద్ర శ్రీనివాస్ వ్యాపారస్తులకు సూచించారు. శనివారం పట్టణంలోని వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ట్రాఫిక్ నిబందలనలు, రోడ్లపై ప్రమాదాలు, రోడ్లపై దుకాణదారులు వారి సామాన్లు బైట పెట్టు కొవడం వల్ల కలిగే ఇబ్బందులను వారికి వివరించారు. పట్టణంలోని ప్రతి వ్యాపారి తమ సామాన్లులను బైట పెట్టకుండ షాపులోనే ఏర్పాటు చేసుకుంటే మీ వద్దకు వచ్చె కొనుగోలు దారులు రోడ్లపై తమ వాహనాలను దుకాణం ముందు నిలిపిఉండటానికి వీలు ఉంటుందని దానివల్ల బాటసారులకు ఇబ్బందులు ఉండవని ప్రమాదలు కూడ జరగవని అన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తానుండి మల్లెచెట్టు వరకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున అర్టీసీ డి ఎం తో మాట్లాడు ట్రాఫిక్ అంతరాయం లేకుండ బస్సును నిలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లక్ష్మారెడ్డి పాకాల , పట్టణ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ‘చిరు’సాయం

### లోడి సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల పంపిణీ



**ప్రజాపక్షం/అక్కన్నపేట:** లోడి సాంఘిక సేవా సంస్థ వారి నేతృత్వంలో గిరిజన రైతాంగాన్నీ సేంద్రియ సాగు వైపు అడుగులు వేస్తూనే.. గిరిజన రైతాంగాన్నీ చిరుధాన్యాల సాగు దిశగా పథకాలను అమలు చేస్తోంది .గ్రామీణ ప్రజలకు పోషకాల ఆహారం అందించడంలో చిరుధాన్యాలు ఎంతోగానో మేలును చేకూరుస్తాయని లోడీ సంస్థ అవగాహన కల్పిస్తోంది.ఈ మేరకు చిరుధాన్యాలపై రైతులను ప్రోత్సహించే దిశగా మానోస్ యూనిదాస్ సహకారంతో లోడీ సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి చర్యలు చేపట్టారు.లోడీ సంస్థ ఆర్థిక సహకారంతో అక్కన్నపేట మండల పరిధిలోని గిరిజన రైతులకు చిరుధాన్యాలను ప్రతినిధుల బృందం ఉచితంగా అందించారు..ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి బాలశౌరి మాట్లాడుతూ ఆకుకూరలు,కూరగాయలు సేంద్రియ పద్దతుల్లో సాగు చేసి ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ,సిబ్బంది కనకం రవీందర్,భూక్య బిచ్చా,ముడావత్ తిరుమల,పిల్లి రమేష్,రైతులు పాల్గొన్నారు.

# బిసి ఆక్రోష్ సభకు తరలిన బిసి,ఎస్‌సి,ఎస్‌టి నాయకులు

### మండల కన్వీనర్ సీలపాక నాగరాజు



**ప్రజాపక్షం/చిట్యాల:**కామారెడ్డి లో జరిగేబిసి ఆక్రోష్ సభకు 42 బిసి రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటి పిలుపుమేరకు శనివారం జరిగే బిసి ఆక్రోష్ సభకు చిట్యాల మండలం నుండి తరలి వెళుతున్నట్లు , బిసి, ఎస్‌సి,ఎస్‌టి జెఎసి మండల కన్వీనర్ శీలపాక నాగరాజ్ తెలిపారు. నాగరాజు మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బిసిలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారన్నారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం రాజకీయంగా చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు లేవన్నారు. అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామమాత్రమని ఉద్యోగాలు మరియు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదన్నారు.రాష్ట్రంలో 130 కులాల బిసి సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనా 42 శాతం రిజర్వేషన్‌ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వాని, కేంద్ర ప్రభుతాని వారు డిమాండ్ చేశారు. ఎబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, బిసి, ఎస్‌సి,ఎస్‌టిజాక్ మండల నాయకులు పుల్ల అశోక్, మట్టేవాడ కుమార్, పుల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి వైస్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఎమ్మెల్యే, బోరబండ డివిజన్ ఇంచార్జి మామిడాల యశస్వినిరెడ్డి, యూసుఫ్ గూడ ఇంచార్జి, టిపిసిసిఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్‌రెడ్డి వారికి కెటాయించిన డివిజన్‌లో అహర్నిశలు కృషి చేసి భారీ మెజార్టీతో జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడంతో మండల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకలు బిక్షపతి, పట్టణ అధ్యక్షులు రవీందర్, మాజీ సర్పంచ్ మధుసూధన్, నాయకులు యాకయ్య, సతీష్, కనకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కిమ్స్, సన్‌షైన్ ఆసుపత్రులు, టీమ విమలాకర్ ఫౌండేషన్ హైధరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నేడు ఇష్ట మెగా హెడ్ క్యాబ్ నిర్వహించడం జరుగుతుందని గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు విజయ్‌గౌడ్, నరేష్, అజయ్, అనిల్, శివ, రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కుంజర యాత్ర పేరుతో ఒక మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జఫర్‌గడ్ గ్రామ ప్రజలందరు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమగ్ర ఆరోగ్య పరీక్ష, నిపుణుల సలహాలను పొందాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సురేష్ నాయక్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోని క్లాసిక్ గార్డెన్‌లో కొడకండ్ల మండల ఎఇఒ కొంగ నవ్య వివాహం జరుగగా వివాహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట జిల్లా నాయకులు బిక్షపతి, పట్టణ అధ్యక్షులు రవీందర్, నాయకులు మధుసూధన్, యాకయ్య, వెంకట్‌రెడ్డి, నసీర్, సతీష్, కనకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్ పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ అన్నారు. శనివారం ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఆమె ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇరు పక్షాలు ఏదో క్షణికావేశంతో కొట్లాడుకుని ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడం, ఆస్తి తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, భార్యభర్తల తగాదాలు, చిన్నచిన్న రాజీ పడి తగాదాలు ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లతో పరిష్కరించబడునన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిరాజమహేంద్ర నాయక్ హాజరై మాట్లాడుతూ ఇరుపక్షాలు కొట్టుకోకుండా పరిష్కరించుకుంటే మీతో పాటు మీ ఊరు కూడా ప్రశాంతంగాఉంటుందన్నారు. ఈ సందర్భంగా వివిధ బెంచ్‌లలో కేసులను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17వ తేదీ నుండి జిన్నింగ్ మిల్లులలో కొనుగోళ్ల ప్రక్రియ నిలిపివేత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** అన్ని జిన్నింగ్ మిల్‌లను ఒకే విధానం కిందికి తీసుకురావాలని, స్లాట్ బుకింగ్ విధానాన్ని ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టనందున తెలంగాణ జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారు ఇచ్చినటువంటి పిలుపు మేరకు జనగామ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల వారు ఈ నెల 17వ తేదీ నుండి అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద సీసీఐ పత్తి కొనుగోళ్లతోపాటు ప్రైవేట్ కొనుగోళ్లు కూడా నిలిపివేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, ప్రత్యేక శ్రేణి కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కావున రైతులు గమనించి ఎవరు కూడా పత్తిని జనగామ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల వద్దకు తీసుకురాకూడదని, కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్నవారు పత్తి అమ్మకమునకు జిన్నింగ్ మిల్లుల వద్దకు రాకూడదని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.